# <u>పత్రికా ప్రకటన</u>

తేది. 12 .09.2017.

## <u>బట్టల షాపులో చీరలు దొంగిలించిన ముగ్గురు పాత మహిళా నిందితుల అరెస్ట్</u>

***రూ.2.76 లక్షల విలువ చేసే18 చీరలు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసియస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.11.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ ఒన్‌టౌన్, వస్త్రలత వద్ద అనుమానంగా తిరుగుతున్న ముగ్గురు పాత మహిళా నిందితురాళ్ళను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ముగ్గురు మహిళా నిందితులు మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో, గాయత్రి నగర్, హెరిటేజ్ పేరుతో ఉన్న బట్టల షాపు నందు ది.05.08.2017న మధ్యాహ్నం సుమారు 4 గం||ల సమయంలో 18 ఖరీదైన చీరలను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి **<u>రూ.2.76 లక్షల విలుచేసే 18 విలువైన చీరలను</u>** స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన **<u>(1) పేరం భాగ్యం (72 సం||), (2) బాలసాని కనకదుర్గ (60 సం||) మరియు (3) సాదుపాటి దుర్గ (47 స||)</u>** వీరు పాత నేరస్తులు వీరు గత 20 సంవత్సరాలనుండి చీరల దొంగతనాన్ని ప్రవృత్తిగా ఎంచుకుని ఖరీదైన వస్త్ర దుకాణాలను ఎంచుకుని చీరలు కొనుగొలు చేసేవిదంగా వెళ్ళి చీరలను చూస్తున్నట్లు నటించి వీరు ఇప్పటివరకు విజయవాడ, గుంటూరు పరిసర ప్రాంతాలలో ఖరీదైన చీరలను దొంగింలించి ఆయా కేసులో పట్టుబడి జైలుకు వెళ్ళడం జరిగింది. జైలునుండి బయటకు వచ్చి నిందితులు వారి పాత నేర ప్రవృత్తిని మానక తేలికగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ది.05.08.2017న మధ్యాహ్నం సుమారు 4 గం||ల సమయంలో మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధి గాయత్రి నగర్ నందుగల హెరిటేజ్ బట్టల షాపుకు, శారీలను కొనుగోలు చేసేవారిలా ముగ్గురు ప్రవేశించారు. చీరలను చూస్తున్నట్లు నటిస్తూ షాపులోని వారికి అనుమానం రాకుండా, చాకచక్యంగా 18 చీరలను దొంగిలించి అక్కడ నుండి ఉడాయించినట్లు వెల్లడైంది. ఈ నేపథ్యంలో సిసియస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు ముగ్గురు మహిళా నిందితులను ది.11.9.17న ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి వస్త్రలత వద్ద అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.2 లక్షల 76 వేల విలుచేసే 18 చీరలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --